# మూడు కిలో మీటర్ల నడకలో సరస్వతి మీట్ రికార్డు

నాగర్‌కోయిల్, ఆగస్టు 18 : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వి.సరస్వతి ఇక్కడ జరుగుతున్న సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్‌లో బాలికల అండర్-16 విభాగపు మూడు కిలో మీటర్ల నడకలో బుధవారం కొత్త మీట్ రికార్డును నెలకొల్పింది. కాగా, బాలికల అండర్-18 విభాగపు 400 మీటర్ల పరుగులో ఆంధ్రప్రదేశ్‌కే చెందిన ఎస్.గీత మొదటి స్థానంలో నిలిచి రెండో స్వర్ణాన్ని సాధించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వై.శశికుమార్ బాలుర అండర్-20 విభా గపు షాట్‌పుట్‌లో, ముజాహిద్ హుస్సేన్ బాలుర అండర్-18 విభాగపు 10 కిలోమీటర్ల నడకలో స్వర్ణాలు సాధించారు. 4×100 మీటర్ల రిలేలో ఆంధ్రప్రదేశ్ జట్టు మూడో స్థానంలో నిలువగా, బాలికల అండర్-16 విభాగపు 4×100 మీటర్ల రిలేలో కూడా ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది.

రెండో రోజైన బుధవారం మొత్తం పది మీట్ రికార్డులు, పదిమంది అథ్లెట్లు 'డబుల్'సాధించారు. నిర్వాహక తమిళనాడుకు బాలుర, బాలికలవిభాగాల్లో ఓవరాల్‌ఛాంపియన్ షిప్ సాధించిది. కేరళ రన్నరప్‌గానూనిలిచింది.

బాలికల అండర్-16 విభాగపు మూడు కిలో మీటర్ల నడకలో సరస్వతి లక్ష్యాన్ని 16 నిమిషాల 19.6 సెకన్లలో ముగించి సరికొత్త మీట్ రికా ర్డును స్థాపించింది. కాగా, ఎస్.గీత 400 మీటర్ల లక్ష్యాన్ని 57.2 సెకన్లలో పూర్తి చేసి విజేతగా నిలిచింది. బాలుర అండర్-20 షాట్‌పుట్‌లో శశికుమార్ 12.15 మీటర్లతో స్వర్ణాన్ని సాధించగా, మూడో స్థానంలో ఆంధ్రప్రదేశ్‌కే చెందిన ఎం.సునీల్‌కుమార్ నిలిచాడు. 10 కిలోమీటర్ల నడకను ముజాహిద్ హుస్సేన్ 56 నిమిషాల 10.8 సెకన్లతో పూర్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచాడు. బాలుర అండర్-16 విభాగపు 5 కిలో మీటర్ల నడకలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సంతోష్‌రెడ్డి 27 నిమిషాల 57.6 సెకన్లతో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణాన్ని సాధించగా, బాలికల అండర్-18 జావెలిన్ త్రోలో పి.సీతాదేవి 30.04 మీటర్లతో ప్రథమ స్థానంలో నిలిచింది. 100 మీటర్ల హర్డిల్స్‌లో బిందు శ్రీ మాధవి రెండో స్థానంలో నిలిచి రజత పతకాన్ని సాధించింది. బాలుర అండర్-20 విభాగపు షాట్‌పుట్‌లో కేరళకు చెందిన లిజో ఎన్.జాయ్, తమిళనాడుకు చెందిన ఎడ్విన్ పుష్పరాజ్ డిస్కస్ త్రోలో ఇంతకుముందు తాము నెలకొల్పిన రికార్డులనే అధిగమించగా, బాలికల అండర్-16 విభాగంలో తమిళనాడుకు చెందిన సంగీత హై జంప్‌లో, షాట్‌పుట్‌లో పూజా మేరీ జోస్‌లు మీట్ రికార్డులు స్థాపించారు.



సరస్వతి

**ముఖ్య ఫలితాలు : బాలుర అండర్-20:** షాట్‌పుట్ : 1.వై.శశికుమార్ (ఆంధ్రప్రదేశ్) 2.సర్ఫరాజ్ నవాజ్ (తమిళనాడు), 3.సునీల్ కుమార్ (ఆంధ్రప్రదేశ్) 400 మీటర్ల హర్డిల్స్: 1.తాలిబ్ (కేరళ), 2.షిజు (కేరళ), 3. సాయి నవేందర్ (ఏపి), డిస్కస్‌త్రో : 1.నవాజ్ (తమిళనాడు),. పి.సుధాకృష్ణన్ (ఏపి), 3.రవికుమార్(తమిళనాడు), 400 మీటర్లు: 1.జాకోబ్ (కేరళ), 2.అరుణ్ (కేరళ), 3. అర్షద్ హుస్సేన్ (ఏపి), 200మీటర్లు : 1. సాజి (కేరళ), 2, అర్షద్ (ఏపి), 3.రాజన్ (తమిళనాడు), పోల్‌వాల్ట్ :1.వ్మురుగేశన్ (తమిళనాడు), 2.ఆనందరావు (ఏపి), డెకథ్లాన్:1. మనోజ్ (కేరళ), 2.బిబిమాథ్యూ (కేరళ),3. బ్రహ్మయ్య (ఏపి). 4×400 మీటర్ల రిలే : 1. ఏపి 2.కేరళ. 3. తమిళనాడు **బాలుర అండర్-18** :10 కిలో మీటర్ల నడక : 1.ముజాహిద్ హుస్సేన్ (ఆంధ్రప్రదేశ్), 2.అజీష్ మాన్ (కేరళ), 3.ఆర్.ఇళయరాజా (తమిళనాడు); 1500 మీటర్లు : 1.మెల్లప్ప (కర్ణాటక), 2.కె.ఎస్.అశోక్ (కర్ణాటక), 3.రాజీవ్ కె.శర్మ (ఆంధ్రప్రదేశ్); 100 మీటర్లు : 1.ఎం.ప్రసన్న (తమిళనాడు), 2.ఎ.ఎస్.కృష్ణ (ఆంధ్రప్రదేశ్), 3.నిమాయత్ అలీఖాన్ (ఆంధ్రప్రదేశ్); డిస్కస్ త్రో : 1.జి.ఎడ్విన్ పుష్పరాజ్ (తమిళనాడు), 2.వెంకటేశ్వరరావు (ఆంధ్రప్రదేశ్), 3.ఎం.వి.మంజునాథ్ (కర్ణాటక); 4×100 మీటర్ల రిలే : 1.కర్ణాటక, 2.తమిళనాడు, 3. ఆంధ్రప్రదేశ్. 200 మీటర్లు : 1.లింగప్ప (కేరళ),2. శంకర్ (కేరళ), 3. కృష్ణ (ఏపి). హెప్టథ్లాన్ : 1. బిను తంపి (కేరళ), 2. ప్రశాంత్ (కేరళ),3. సంగమేశ్వర్ (ఏపి). **బాలుర అండర్-16** : 5 కిలో మీటర్ల నడక :1.సంతోష్ రెడ్డి (ఆంధ్రప్రదేశ్), 2.డెలిక్స్ ఇసాక్ (కేరళ), 3.రమేష్ (కర్ణాటక); 400 మీటర్లు :1.పి.యు.షన్వాస్ (కేరళ), 2.వసీరామ్ (ఆంధ్రప్రదేశ్), 3.అరుల్ సాజు (తమిళనాడు); హైజంప్ : 1.ఎం.పళనికుమార్ (తమిళనాడు), 2.ఎ.జునైద్ (కేరళ), 3.కృష్ణమోహన్ (ఆంధ్రప్రదేశ్). **బాలికల అండర్-20** : 5000 మీటర్లు : 1.జెస్సీ థామస్ (కేరళ), 2.జీతా సోమన్ (కేరళ), 3.బి.నాగమణి (ఆంధ్రప్రదేశ్); జావెలిన్ త్రో : 1.షీనా శామ్యూల్ (కేరళ), 2. రషీదా ఆలీ (ఆంధ్రప్రదేశ్), 3.రూపా శ్రీ (కర్ణాటక); 400 మీటర్లు : 1.సుకుమారి (కేరళ), 2.ఎం.కె.రేఖ (కేరళ), 3.కల్పనారెడ్డి (ఆంధ్రప్రదేశ్); 200 మీటర్లు : 1.ఆర్.సుకుమారి (కేరళ), 2.కల్పనా రెడ్డి (ఆంధ్రప్రదేశ్), 3. ఎం.కె.రేఖ (కేరళ). **బాలికల అండర్-18** : 5 కిలో మీటర్ల నడక : 1.అభే కె.బేబీ (కేరళ), 2.ఎ.సాలియా (ఆంధ్రప్రదేశ్); 1500 మీటర్లు : 1.ఎన్.శ్వేత (కర్ణాటక), 2.సినీమోల్ (కేరళ), 3.రజిత (ఆంధ్రప్రదేశ్); 100 మీటర్ల హర్డిల్స్ : 1.అంజూ అలెక్స్ (కేరళ), 2.బిందు శ్రీ మాధవి (ఆంధ్రప్రదేశ్), 3.స్మితామోల్ జోసెఫ్ (కేరళ); జావెలిన్ త్రో : 1.పి.సీతాదేవి (ఆంధ్రప్రదేశ్), 2.ఎ.సుజాత (తమిళనాడు), 3.ఎస్.అనూరాధా (తమిళనాడు); 400 మీటర్లు : 1.ఎస్.గీత (ఆంధ్రప్రదేశ్), 2.బిందూ రాణి (కర్ణాటక), 3.ధరణి (తమిళనాడు). **బాలికల అండర్-16** : 3 కిలోమీటర్ల నడక : 1.సరస్వతి (ఆంధ్రప్రదేశ్), 2.సిమీ మణి (కేరళ), 3.జాలీ జాన్ (కేరళ); 4×100 మీటర్ల రిలే : 1.కర్ణాటక, 2.తమిళనాడు, 3.ఆంధ్రప్రదేశ్; జావెలిన్ త్రో : 1.జి.మంజాతా (కర్ణాటక), 2.వెంకటేశ్వరమ్మ (ఆంధ్రప్రదేశ్), 3.నిశాల్ ఫాతిమా (తమిళనాడు).